DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం 09-05-2026

## అత్యాధునిక వసతులతో లక్ష్మీపురంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం

- నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి
- చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన



5



# బెల్ట్ తీసేదేవరు....?

## వైన్ షాపుల్లో అదనపు రేట్లకు మద్యం విక్రయాలు

- గ్రామ గ్రామాన వెల్లివిరుస్తున్న బెల్ట్ షాపులు...
- కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు!
- ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయా?:

6

మండలంలో ఏరులై పారుతున్న మద్యం వ్యాపారం పట్టని ఎక్సైజ్ పోలీస్ అధికారులు,ఎమ్మార్పీ రేట్లపై ఒక్కో క్వార్టర్ పై 20 రూపాయలు ఒక్కో బీరుపై ఎమ్మార్పీ రేటు కంటే 10రూపాయలు,అదనపుర్రేట్లతో అమ్మకాలు,మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకు నేరుగా ఆటోలలో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా అదనపు రేట్ల విషయము, వైన్ షాప్ ల నుండి బెల్ట్ షాప్ ల వద్దకు ఆటోలో తరలిస్తున్న విషయం ఇప్పటివరకు మా దృష్టికి రాలేదని ఎక్సైజ్ అధికారులు దాటవేస్తునారు.



మధిర,మే 08,(డిడి9 వార్త)

## నిరుపయోగంగా మారిన పల్లె ప్రకృతి వనాలు..



7

- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా వీటిని ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజల ఆకాంక్ష.



7

## చదువుల తల్లికి సీతక్క, కలెక్టర్ ఘన సన్మానం

పదో తరగతిలో మెరిసిన విద్యార్థులకు అభినందనలు

## వాహనం స్టార్ట్ చేసే ముందు ఒక్కసారి చూడండి...



7

- ఒక ప్రాణాన్ని కాపాడండి
- మూగజీవాల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- పస్రా ఎస్సై తాజుద్దీన్ ప్రజలకు విజ్ఞప్తి

# మధిరలో పర్యటించిన జిల్లా కలెక్టర్

- జూనియర్ డిగ్రీ కాలేజీల నిర్మాణ పనుల పరిశీలన..
- వంద పడకల ఆసుపత్రినీ సందర్శించి పేషెంట్లతో ముచ్చడించిన కలెక్టర్



**మధిర,మే08,(డీడీ9 వార్త):**
ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ శుక్రవారం మధిరలో విస్తృతంగా పర్యటించారు. తన పర్యటనలో భాగంగా భాగంగా నిర్మాణంలో ఉన్న జూనియర్,డిగ్రీ కాలేజ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం 100 పడకల ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న మౌలిక వసతులు వైద్య సదుపాయాల గురించి పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యాన్ని ప్రజలకు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.నాణ్యత ప్రమాణాలతో జూనియర్ డిగ్రీ కాలేజ్ నిర్మాణ పనులను సొంతంగా తన పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర తాహాసిల్దార్ రాళ్లబండి రాంబాబు,మున్సిపల్ డిఈ నరేష్ రెడ్డి,ఆర్ఐ శిరీష,సర్వేర్ ఉషారాణి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపీ రఘురాం రెడ్డి

**బోనకల్,మే08,(డీడీ9 వార్త):**
ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు,ముందుగా మండలంలో తూటికుంట్లలో రూ.5లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు, అనంతరం ముష్టికుంట్లలో రూ.5 లక్షలు,

చిరునోములలో రూ.4.50 లక్షల పనులకు, బోనకల్,పెద్దబీరవల్లిలో రూ.4 లక్షల పనులకు, రావల్లిలో రూ.4 లక్షల వ్యయంతో చేపట్టే సీసీ రోడ్లకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి,వెంటనే స్పందించి ఈ నిధులను మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు రఘురాం రెడ్డి తెలిపారు.ఎంపీ వెంట తాసిల్దార్ ఎం రమాదేవి,ఎంపీడీవో ఆర్ రమాదేవి,ఎస్సై పొదిలి వెంకన్న, పంచాయతీరాజ్ శాఖ



డిఈ,ఏఈ,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్,టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ,సర్పంచులు పిల్లలమర్రి నాగేశ్వరరావు,భానోత్ జ్యోతి, చింతలచెరువు కోటేశ్వరరావు,తాళ్లూరి వెంకట రమణ,స్థానిక నాయకులు మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ,బంధం శ్రీనివాసరావు,బోయినపల్లి మురళి, పాసంగులపాటి కోటేశ్వరరావు,మరిది శ్రీను,భాగం నాగేశ్వరరావు,గొడుగు క్రిష్ణ,చింతపట్ల నరేష్,భూక్యా సైదా నాయక్,బండి వెంకటేశ్వర్లు ,పలువురు వార్డు సభ్యులు,సొసైటీ చైర్మన్లు పాల్గొన్నారు.

# భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

- జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర

**వాజేడు, మే 8 (డీడీ9 వార్త):**
భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం వాజేడు మండలం గుమ్మడిదొడ్డి గ్రామంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ (జిఎస్పి) ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రాంతమైన భద్రాచలం కేంద్రంగా ఆదివాసుల కోసం ప్రత్యేక న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసి యువత చట్టాలు, జీవోలు, రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంపొందించుకునేందుకు ఈ కళాశాల ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో వలస గిరిజ నేతరుల కారణంగా ఆదివాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యలను ఎదుర్కోవాలంటే విద్యారంగంలో ఆదివాసులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో లంబాడీలు వలసలుగా వచ్చి ఆదివాసుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీస్తున్నారని, ఆదివాసుల అస్తిత్వంపై కూడా ప్రభావం చూపుతున్నారని ఆరోపించారు.

అలాగే మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో గిరిజనేతరులుగా ఉన్న లంబాడీలు తెలంగాణలో ఎస్టీలుగా ఎలా కొనసాగుతున్నారో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం భద్రాచలం నియోజకవర్గాన్ని విభజించి ఆదివాసుల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించిందని విమర్శించారు.

ఆదివాసుల రిజర్వేషన్ హక్కులు, అస్తిత్వాన్ని కాపాడుకోవడంలో న్యాయ కళాశాల కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, మే 24న వాజేడు మండలంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న “ఆదివాసి మహా గర్జన సదస్సు ”ను విజయవంతం చేయాలని ఆదివాసి ప్రజానీకాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, మండల నాయకులు పద్దం సుధాకర్, కారం రాజబాబు, ఆదివాసి నాయకులు బోదేబోయిన సురేష్, రావిధర్, ప్రభాకర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# సుబాబుల్,జామాయిల్,పామాయిల్ తోటల్లో ఉన్న విద్యుత్ లైన్లు స్పిటింగ్ ప్రభుత్వమే చేయాలి

- ఖమ్మం జిల్లా విద్యుత్ ఎస్ ఈ శ్రీనివాసాచారికి తెలంగాణ రైతు సంఘం వినతి

**బోనకల్,మే08,(డీడీ9 వార్త):**
రైతులు దీర్ఘకాలం ఉండే పంటలు ముఖ్యంగా సుబాబుల్ జామాయిల్ పామాయిల్ తోటలు సాగు చేయడం వాటి ఎత్తు ఎదిగేందుకు అవకాశం ఉండటం వల్ల ఆ పంటలు మధ్యలో నుండి విద్యుత్ లైన్లు వెళ్ళడం వల్ల సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. సుబాబుల్ జామాయిల్ పామాయిల్ తోటల్లో ఉన్న విద్యుత్ లైన్లు రైతులపై భారం పడకుండా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు డబ్బులు చెల్లించడం కరెంట్ లైన్ మార్పుకి అయే ఖర్చు రైతులు భరించాల్సి వస్తుంది అని అలా కాకుండా ప్రభుత్వం రైతుల పై భారం పడకుండా మార్చాలని డిమాండ్ చేశారు.ఎస్ ఈ శ్రీనివాసాచారి మాట్లాడుతూ రైతులు అభిప్రాయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కిలారుసురేష్,దొండపాటి సత్యనారాయణ,గుగులోత్ పంతు,నరేష్,రావినూతల రైతులు పాల్గొన్నారు.



# 13వ తేదీ నుండి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**డీ డీ 9 వార్త :**
ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు 13.5. 2026 నుండి 20.5. 2026 వరకు ఉదయం 9:00am నుంచి 12:00pm వరకు ప్రథమ సంవత్సర పరీక్షలు, మధ్యాహ్నం 2:30 pm నుండి 5:30 pm గంటల వరకు ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రతిరోజు నిర్వహించబడతాయి. ఈ పరీక్షలను పకడ్బందీ ఏర్పాట్ల మధ్య నిర్వహించబోతున్నాము. దీనికోసం శ్రీ. మోహన్ జీ, గౌరవ అడిషనల్ కలెక్టర్ గారి ఆధ్వర్యంలో ఈరోజు అన్ని డిపార్ట్మెంట్ జిల్లా అధికారులతో ఒక సమావేశమును ఏర్పాటు చేసి, వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ IPASE,May,2026 పరీక్షలను

1) ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాజేడు.

2) ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏటూరు నాగారం.

3) ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాడ్వాయి.

5) ప్రభుత్వ జూనియర్ కళాశాల, గోవిందరావుపేట.

6) ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెంకటాపూర్,

7) ప్రభుత్వ జూనియర్ కళాశాల, ములుగు నందు నిర్వహించబడతాయి.

విద్యార్థులందరూ చక్కగా ప్రిపేర్ అయ్యి పరీక్షలకు హాజరు కావలసిందిగా సూచించనైనది.

విద్యార్థినీ,విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి సకాలం లో చేరుకోవడానికి, పరీక్షల సమయానికి బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అరగంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించనైనది.



# కొలువుదీరిన ములుగు పిఏసిఎస్ పాలకవర్గం

- **బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, డైరెక్టర్లు**

**ములుగు, మే 8, డీ డీ 9 వార్త :**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశం మేరకు పిఏసిఎస్ ములుగు పాలకవర్గం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పిఏసిఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి తొలి సంతకం చేసి బాధ్యతలు తీసుకున్నారు. చైర్మన్ వైస్ చైర్మన్ డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు.



# పరేడ్ గ్రౌండ్ మోడీ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం ..

- **బి.జె.పివెంకటాపురం మండలం ప్రధాన కార్యదర్శిసాధన పల్లి విజయ్ కుమార్ .**

**మే08 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ రేపు పదో తారీఖున జరగబోయే భారీ బహిరంగ సభను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో భారతీయ జనతా పార్టీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు మహిళలు యువకులు పాల్గొని ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడిన మాటలు వెనకకు తీసుకోవాలి జై శ్రీరామ్ అంటే డబ్బులు వస్తాయా అని చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. దేవదాయ శాఖ మంత్రిగా ఉండి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడడం అత్యంత బాధాకరమని ఇటీవల వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండ సురేఖ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి. మహిళలు 33 శాతం రిజర్వేషన్ నారి శక్తి వర్దన్ బిల్లును తీసుకురావడంతో దేశవ్యాప్తంగా మహిళలు బిజెపికి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోల్లె సునీల్, మండల ఉపాధ్యక్షులు తోట సతీష్, మట్టి రమేష్, సెక్రటరీ కోకిల శ్రీను పాల్గొన్నారు.

# ప్రజాగ్రహ సభను విజయవంతం చేయండి

**మహాదేవపూర్ మే 8 ( డిడి 9 వార్త )**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాగ్రహ సభను విజయవంతం చెయ్యాలని బీజేపీ మండల అధ్యక్షుడు రాంశెట్టి మనోజ్ ఒక ప్రకటన లో కోరారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం సుమారు 7823 కోట్ల రూపాయల నిధులను వెచ్చించందని,ఈ క్రమంలో ప్రధాని మోడీ ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు,ఈ పర్యటనలో భాగంగా కాకతీయ టెక్స్టైల్ పార్క్ (1965) కోట్లు, ఏయిమ్స్ బిబినగర్ (2000) కోట్లు వంటి ప్రాజెక్టులతో పాటు కాగజ్ నగర్ విజయవాడ హైవేను ప్రధాని ప్రారంభించానున్నారు వాటితో పాటు ములుగు జిల్లా లోని సమ్మక్క సారక్క వర్సిటిని వర్చువల్ గా ప్రారంభించానున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు మహాదేవపూర్ మండలం నుండి భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు,మహిళలు,యువకులు, అందరు పాల్గొని ఈ భారీ బహిరంగ సభ ద్వారా తెలంగాణ లో బీజేపీ కి వున్నా ఆధారణను చాటి చెప్పాలని అన్నారు..

## చెరుకూరు – ధర్మవరం ఆర్ & బి రోడ్డు

# విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలి

- **డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు, కార్యదర్శుల డిమాండ్**

**వాజేడు మే 8 (డిడి9 వార్త):**

డివైఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ సమావేశంలో చెరుకూరు నుండి ధర్మవరం వరకు ఉన్న ఆర్ & బి రోడ్డును వెంటనే విస్తరించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెరుకూరు - ధర్మవరం రహదారి పూర్తిగా గుంతలమయంగా మారిపోయి, సింగిల్ రోడ్డు కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని



తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర సేవలకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో 108 అంబులెన్స్‌కు సైతం దారి లేని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అనుమతులు అవసరమనే కారణంతో పనులు ఆలస్యమవుతున్నాయని అన్నారు. ఒక సందర్భంలో మంత్రి సీతక్క ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు రూ.2 కోట్లు చెల్లించాల్సి ఉంటుందని, ఆ తరువాతే పనులు ప్రారంభం అవుతాయని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు.

అయితే ఇదే రహదారి గుండా కోట్ల రూపాయల విలువైన ఇసుక రవాణా జరిగి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు ఆదాయం సమకూరిందని, కాబట్టి ఫారెస్ట్ డిపార్ట్మెంట్‌కు చెల్లించాల్సిన నిధులను ప్రభుత్వాలే భరించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని డివైఎఫ్ఐ ములుగు జిల్లా అధ్యక్షులు కాల్వల రవీందర్, కార్యదర్శి బలుసు పార్టీ నరేష్ డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వం దిగివచ్చేలా చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి లాజర్, సభ్యులు ముత్తెబోయిన మహేందర్, నాగేంద్రబాబు తదితర యువకులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి సీతక్క

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా చల్వాయి లో జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగు జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు పాల్గొని మాట్లాడుతూ...

ములుగు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గాని కార్యకర్తలు గానీ కాంగ్రెస్ పార్టీ కోసం వారు చేస్తున్న కృషిని అభినందించారు

యూత్ కాంగ్రెస్ నాయకులు జరిగినటువంటి అన్ని ఎన్నికల్లో చాలా కష్టపడ్డారని మంత్రి సీతక్క గారు



అన్నారు. కష్ట పడ్డ ప్రతి యూత్ నాయకులకు గుర్తింపు ఉంటుందని భవిష్యత్తులో యూత్ నాయకులకు పార్టీలో ముఖ్యమైన పాత్ర ఉంటుందని ఇటీవలే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ నాయకులకు అవకాశాలు కల్పించామని సర్పంచులుగా గెలుపొందిన వారిని మరియు ఇటీవలే అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయిన వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

యూత్ కాంగ్రెస్ అంటేనే క్రమశిక్షణ కలిగిన వారని కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందని గతంలో యూత్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉన్న వారికి నామినేటెడ్ పదవులు ఇచ్చామని మంత్రి సీతక్క గారు అన్నారు ఈ సమావేశంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు, యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య గారు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు,రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు,యూత్ కాంగ్రెస్ ఇంచార్జి రాకేష్ గారు,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ పల్లె జైపాల్ రెడ్డి గారు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ గారు,ఆయా మండలాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం వల్ల అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుంది ఎమ్మెల్యే జారె

- **తట్టఎత్తిన కూలీలకు సమానంగా ఉపాధి పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె..**



**అశ్వరావుపేట:మే 08 (డిడి9 వార్త)**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ రోజు దమ్మపేట మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొన్నారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో కోమాల చెరువులో నిర్వహించిన “రైతు వారోత్సవాలు” కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రైతులు ఉపాధిహామీ కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉపాధిహామీ పథకం ప్రధాన ఉద్దేశ్యం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు గ్రామీణాభివృద్ధిలో పథకం పాత్రపై వివరించారు ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉపాధిహామీ కూలీలు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే జారె సూచించారు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలీలకు మజ్జిగ (బటర్ మిల్క్) పంపిణీ చేసి వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు అనంతరం స్థానిక రైతువేదికలో నిర్మాణం పూర్తై పేద ప్రజలకు అందుబాటులోకి వచ్చిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షించారు అర్హులైన పేద కుటుంబాలకు పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరగాలని అధికారులకు ఆదేశించారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజమైన అర్హులకు చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ B .Rరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి , దమ్మ పేట సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు కక్కిరాల రమేష్ , టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు,మాజీ సర్పంచ్ ఆంగోతు బాలాజీ, చిన్నశెట్టి గోపి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ Dee L.కృష్ణ, మరియు Gగోపాల్ రావు AEE గారు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- **నూతన ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్**
- **టీడీపీ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం**

**బోనకల్,మే08,(డీడీ9 వార్త):**
మండలంలోని కలకోట గ్రామపంచాయతీలో శుక్రవారం ఉదయం యంగల ఆనందరావు ,మరియమ్మ, యంగల కళ్యాణ్, మౌనికలచే నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని తెలంగాణ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,కలకోట సర్పంచ్ పైడిపల్లి అనిత,స్థానిక దైవసేవకులు సదానంద్ పాల్, అనూషపాల్తో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలు వారి అభ్యున్నతికి తోడ్పాటునందిస్తాయని అయన అన్నారు,

ఉపముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత నిర్మాణం పూర్తిచేసుకొన్న ఇందిరమ్మ గృహాలు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**రావినూతల 12వ వార్డ్ లో ఇందిరమ్మ ఇంటి గృహా ప్రవేశ వేడుక:**

మండలంలోని స్టేషన్ రావినూతలలో శుక్రవారం ఉదయం తాటి వీరభద్రం శ్రీలత లచే నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్నితెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలంగాణ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావట్ల సత్యనారాయణ,రావినూతల సర్పంచ్ భూక్య బద్రి నాయక్,క్లస్టర్ ఇంచార్జ్ చేబ్రోలు వెంకటేశ్వరరావు,ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరావులతో కలిసి ప్రారంభించి వారికీ శుభాకాంక్షలు తెలిపారు,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రావినూతల 12వ వార్డ్ మెంబర్ కట్టా శైలజ,జిల్లా తెలుగు యువత మాజీ కార్యదర్శి మైనేని రవికుమార్,మండల నాయకులు గంగూరి రాఘవరావు,మల్లెబోయిన శేఖర్,ఆలేటి చంద్రయ్య,తూటిపల్లి శ్రీను,వెంకట్రావ్, తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక వసతులతో లక్షిపురంలో

# యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం

- **నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర**
- **చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన**
- **మధిర నియోజకవర్గం బోనకల్ మండలం లక్షిపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర**

**బోనకల్,మే08,(డీడీ9 వార్త):**
పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు,

శుక్రవారం మధిర నియోజకవర్గంవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు.మండలంలో లక్ష్మిపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరిగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, ల్అంతర్గత రోడ్డు,విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ,మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు పోటీ ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఉత్తమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం



చేపట్టిందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయని నిర్మాణంలో పేదపిల్లా బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని,నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని,పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య,మండల తహసీల్దార్ ఎం రమాదేవి,ఎంపీడీవో ఆర్ రమాదేవి,గోవిందాపురం(ఎల్) సర్పంచ్ మందా కరుణ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.







# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

- **యాజమాని,డ్రైవర్ పై కేసు నమోదు**
- **ఎస్సై పొదిలి వెంకన్న**

**బోనకల్,మే08,(డీడీ9 వార్త):**
క్రిష్ణ జిల్లా పోలంపల్లి గ్రామం నుంచి తెలంగాణ సరిహద్దు గ్రామం చొప్పకట్లపాలెం వైపు అక్రమంగా ట్రాక్టరు ద్వారా ఇసుకను రవాణా చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు AP39WL9617 నంబర్ గల ట్రాక్టర్ ఇంజన్,ఇసుకతో నింపిన AP39WQ6836 నంబర్ గల ట్రాలీని ఎస్సై పొదిలి వెంకన్న ఆధ్వర్యంలో సిబ్బందితో తనిఖీ చేపట్టగా డ్రైవర్ ఎటువంటి అనుమతులు లేకుండానే ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించి ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని ట్రాక్టర్ యజమాని,డ్రైవర్పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## వావిలాల గ్రామంలో ఆటో బోల్తా...క్షతగాత్రులను

# పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి మే 08(డిడి 9 వార్త)**
పాలకుర్తి నియోజకవర్గం వావిలాల గ్రామ పరిధిలో జరిగిన ఆటో ప్రమాదంలో పలువురు గాయపడిన ఘటనపై స్థానిక నాయకులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న వెంటనే నాయకులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు బాధిత కుటుంబాలకు ధైర్యం చెబుతూ అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





## ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా మణుగూరులో నిర్వహించిన అవగాహన కార్యక్రమం..

**మణుగూరు. మే 8 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు. ప్రపంచ తలసేమియా దినోత్సవం (మే 8) ను పురస్కరించుకుని మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నాడు డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలసేమియా అనే వారసత్వ రక్త రుగ్మత పై అవగాహన కల్పించారు. ఇది హీమోగ్లోబిన్ ను ఉత్పత్తిని ప్రభావితం చేసే వంశ పారంపర్యక రక్త రుగ్మత అని, దీని బారిన పడిన వ్యాధి గ్రస్థులకు తరచూ రక్తమార్పిడి అవసరం ఉంటుందని పేర్కొన్నారు. పెళ్ళికి ముందు, మరియు గర్భధారణ సమయంలో ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధిని అరికట్టవచ్చు అని వారు తెలియజేశారు. ప్రతి సంవత్సరం మే 8 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా తలసేమియా వ్యాధిగ్రస్తులలో మానసిక ధైర్యాన్ని నింపి, ప్రజల్లో ఈ వ్యాధి పట్ల అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు.

## వానకొండయ్య గుట్టను పరిరక్షించాలి భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్

- **మైనింగ్ తవ్వకాలతో హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆవేదన**

**పాలకుర్తి మే 08(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం లకావత్ తండా సమీపంలోని వానకొండయ్య గుట్ట వద్ద ఉన్న దేవాలయాన్ని పరిరక్షించి హిందువుల మనోభావాలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకొండయ్య గుట్టపై మైనింగ్ మాఫియా కన్ను పడిందని గతంలో బీఆర్ఎస్ హయాంలో మైనింగ్‌కు అనుమతులు ఇవ్వబోతే అప్పటి ప్రతిపక్ష కాంగ్రెస్ వ్యతిరేకించిందని తెలిపారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తర్వాత కమిషన్ల కోసం మైనింగ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వం హిందువులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక సంపదను, హిందూ దేవుళ్ల నిలయాలైన పవిత్ర గుట్టలను మైనింగ్ పేరిట ధ్వంసం చేయడం అత్యంత బాధాకరమన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ దేవతామూర్తులు కొలువై ఉన్న గుట్టలను తవ్వకాలకు గురిచేయడం సరికాదన్నారు మన సంస్కృతిలో గుట్టలు, కొండలు దైవస్వరూపాలని మైనింగ్ కారణంగా అనేక పురాతన ఆలయాలు శిలలు పవిత్ర కోనేర్లు కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు గుట్టలపై జరిగే పండుగలు, జాతరలకు కూడా మైనింగ్ తవ్వకాలు ఆటంకంగా మారుతున్నాయని పేర్కొన్నారు ఆలయాలు ఉన్న గుట్టల పరిధిలో మైనింగ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని దేవుడి మాన్యాలు గుట్టలను ఆక్రమించి తవ్వకాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి ఈ అక్రమాలను అడ్డుకోకపోతే భక్తులందరినీ ఏకం చేసి భారీ ఎత్తున ధర్మపోరాటం చేపడతామని హెచ్చరించారు



# బెల్ట్ తీసేదేవరు....?

- **వైన్ షాపుల్లో అదనపు రేట్లకు మద్యం విక్రయాలు**
- **గ్రామ గ్రామాన వెల్లివిరుస్తున్న బెల్ట్ షాపులు...**
- **కన్నెత్తి చూడని ఎక్సైజ్ అధికారులు!**
- **ఎక్సైజ్ అధికారుల అండదండలతోనే బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయా?:**



**మధిర ఆర్సి ఇంచార్జ్,మే 08,(డీడీ9 వార్త):**

మండలంలో ఏరులై పారుతున్న మద్యం వ్యాపారం పట్టని ఎక్సైజ్ పోలీస్ అధికారులు,ఎమ్మార్పీ రేట్లపై ఒక్కో క్వార్టర్ పై 20 రూపాయలు ఒక్కో బీరుపై ఎమ్మార్పీ రేటు కంటే 10రూపాయలు,అదనపురేట్లతో అమ్మకాలు,మద్యం షాపుల నుండి బెల్ట్ షాపులకు నేరుగా ఆటోలలో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదే విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులను వివరణ కోరగా అదనపు రేట్ల విషయము, వైన్ షాప్ ల నుండి బెల్ట్ షాప్ ల వద్దకు ఆటోలో తరలిస్తున్న విషయం ఇప్పటివరకు మా దృష్టికి రాలేదని ఎక్సైజ్ అధికారులు దాటవేస్తునారు.ప్రభుత్వం అండదండలతో ఎక్సైజ్ పోలీస్ అధికారులు మద్యం షాపుల పై బెల్ట్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు పలు విధాలుగా చెప్పుకుంటున్నారు. ప్రభుత్వంకు మద్యం విక్రయాలతో వస్తున్న ఆదాయం ఉండడం వల్లనే ఎక్సైజ్, పోలీస్ అధికారులు పలువురు పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.వైన్ షాపుల వద్ద అదనపు రేట్ల అమ్మకంపై, గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలుస్తున్న విషయంపై వైన్ షాప్ యాజమాన్యాలను అడిగిన వారిపై దాడులకు పాల్పడుతున్న వైన్ షాప్ యాజమాన్యాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమే మద్యం షాపులలో విక్రయించాలని, ఎమ్మార్పీ ధరల పట్టిక వైన్ షాపుల్లో ఏర్పాటు చేయాలని, అదనపు రేట్ల అమ్మకంపై ఫిర్యాదు చేస్తే సంబంధిత ఎక్సైజ్ అధికారులు స్పందించి షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో జీరో మద్యం దందా కొన సాగుతున్నట్లు జిల్లా వ్యప్తంగా వస్తున్న వదంతులను జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ ఆధ్వర్యంలో మద్యం షాపుల్లో తనిఖీలు నిర్వహించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్ల కంటే అదనపు రేట్లకు అమ్మిన షాపులపై మరియు విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని బెల్ట్ షాపులను ఎత్తివేయాలని ప్రభుత్వానికి పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- **రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ**



**మే 8 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాలైన పెద్ద బండిరేవు పెద్దనల్లబల్లి కేశవపట్నం సెంటర్లను సందర్శించడం జరిగింది . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ దాన్యం కాటా పట్టి రెండు రోజులైనా లారీ రాకపోవడం వల్ల అకాల వర్షంతో దాన్యం మొత్తం తడిసిపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మిల్లర్ల దగ్గర తరుగు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు కొంతమంది రైతులకు 10 కేజీలు తరుగు ఉంటుందని మరి కొంతమంది రైతులకు 6 కేజీల తరుగు ఉంటుందని చెప్పడం విచిత్రంగా ఉందని అన్నారు పెద్ద బండిరేవు సెంటర్లో మాత్రమే ఒక ప్యాడి క్లీనింగ్ మిషన్ ఉందని పెద్ద నల్లబెల్లి సెంటర్లో ప్యాడి క్లీనింగ్ మిషన్ లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు కొనుగోలు కేంద్రాల్లో సరిపడనన్ని టార్పాలిన్లు లేక రైతన్నలు ఇబ్బంది పడుతున్నారని కేశవపట్నం సెంటర్ నడుస్తుందో లేదో అర్థం కావడం లేదని అక్కడ కనీసం ఫ్లెక్సీ కూడా పెట్టలేదని టెంట్ వెయ్యలేదు కరెంటు లేదు ప్యాడి క్లీనింగ్ మిషన్ లేదని గ్రౌండ్ అంతా మందు సీసాలతో నిండి ఉందని విమర్శించారు కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న ఇబ్బందుల వల్ల రైతాంగం కనీసం మద్దతు ధర కాకుండా తక్కువ రేటుకు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందని అన్నారు రైతులు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు కొనుగోలు కేంద్రాల వద్ద పాయింట్లు కూడా రైతులందరికీ సౌకర్యంగా ఉండే విధంగా లేవని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల కార్యదర్శి బొల్లి సత్యనారాయణ సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు సిపిఎం మండల కార్య వర్గ సభ్యులు కొమరం చంటి ప్రగల్లపల్లి సర్పంచ్ తుర్రం నవీన్ కుమార్ మహదేవపురం సర్పంచ్ లింగరాజు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సోయం వీర్రాజు కల్లూరి వీరభద్రం కల్లూరి నాగరాజు స్థానిక రైతులు తదిరదులు పాల్గొన్నారు.

## పల్లా సుందర్ రాంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి మే 08(డిడి 9 వార్త)**





పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా ముఖ్య నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి జన్మదిన సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి శాలువా కప్పి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ... పల్లా సుందర్ రాంరెడ్డి రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, పేద ప్రజలకు సేవ చేస్తూ ప్రజాసేవలో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయురారోగ్యాలతో దీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు, సోషల్ మీడియా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచిన..

- **సింగరేణి పాఠశాల విద్యార్థిని సారికొండ హంస నందిని కి అభినందనలు తెలిపిన ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**



**మణుగూరు.మే 8 (డి డి 9వార్త )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు.

ఇటీవల విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరచిన సింగరేణి పాఠశాల విద్యార్థిని సారికొండ.హంస నందిని కి ఏరియా

టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. శుక్రవారం నాడు విద్యార్థిని స్వగృహం సుందరయ్య నగర్ వెళ్లి విద్యార్థినిని శాలువతో సత్కరించి, మిఠాయిలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగెల్లి మాట్లాడుతూ.. 600 మార్కులకు గాను 547 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలవడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు. అత్యంత అనుభవం, అధిక విద్యార్హత, అంకిత భావంతో పని చేసే అధ్యాపకులను నియమించి ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సింగరేణి పాఠశాల నిర్వహిస్తూ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేస్తుండడం సంతోషకరమైన అంశం అని ఆయన తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ఖర్చుకు ఏ మాత్రం వెనకడుగు వేయకుండా చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు నే లక్ష్యంగా అతి తక్కువ ఫీజులతో విద్యబోధన, స్వల్ప రుసుములతో బస్ సౌకర్యాలు మారుమూల ప్రాంతాలకు కల్పించి కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తున్న సింగరేణి పాఠశాల యాజమాన్యం సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ దిశానిర్దేశం,పాఠశాల కరస్పాండెంట్ రమేష్ నిర్దిష్టమైన ప్రణాళికలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కళ్యాణి నిరంతర పర్యవేక్షణ, క్రమశిక్షణ నడుమ ఈ ఏడాది పదవ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మణుగూరు సింగరేణి పాఠశాల విజయ దుందుభి మోగించడం ఏరియాకు గర్వ కారణమని ఆయన తెలిపారు. అత్యంత ప్రతిభ తో పాఠశాల ఖ్యాతిని మరింత పెంపొందించిన విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపకులకు, తోడ్పాటు అందించి ప్రోత్సహిస్తున్న మణుగూరు సింగరేణి ఏరియా యాజమాన్యం వారికి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు అందించారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబార్ రాజ శేఖర్, బ్రాంచి నాయకులు బంగారి పవన్ కుమార్, జంగం రాజ్ కుమార్, కమటం పరమేష్ కుమార్, ఓ.సి 4 ఫిట్ సెక్రటరీ సర్వే నరేష్ తదితరులు పాల్గొన్నారు.






# చదువుల తల్లికి సీతక్క, కలెక్టర్ ఘన సన్మానం

- **పదో తరగతిలో మెరిసిన విద్యార్థులకు అభినందనలు**
- **జిల్లాస్థాయిలో కాటాపురం హైస్కూల్‌కు ఘనకీర్తి**

**ఏటూరునాగారం క్రైమ్, మే 08 (డీడీ9 వార్త):**

చదువుల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో కీర్తి తెచ్చిన కాటాపురం హైస్కూల్ విద్యార్థులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ బొర్కడే హనుమంతరావు ఘనంగా సన్మానించారు. పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించి జిల్లాలో గుర్తింపు పొందిన విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

కాటాపురం హైస్కూల్‌కు చెందిన విద్యార్థి మహ్మద్ కౌనిన్ 566 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రతిభ చాటాడు. అలాగే మరో ఇద్దరు విద్యార్థులు మండల స్థాయిలో టాపర్లుగా నిలిచి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఫలించిందని అధికారులు అభినందించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్యార్థులు ఇంకా పట్టుదలతో చదవాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని ముందుకు సాగితే గ్రామాలకు, జిల్లాలకు మరింత గౌరవం తీసుకురాగలరని అన్నారు. కలెక్టర్ బొర్కడే హనుమంతరావు కూడా విద్యార్థులను అభినందిస్తూ పై చదువుల్లోనూ ఇదే పట్టుదల కొనసాగించాలని కోరారు.

**తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు**

టాపర్లుగా నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులు మహ్మద్ జిక్రియా, గద్దం వెంకన్న, బంగారు శ్రీధర్‌లను మంత్రి, కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పిల్లలను మంచి దారిలో నడిపిస్తూ విద్యాపట్ల ఆసక్తి కలిగించడం తల్లిదండ్రుల గొప్ప బాధ్యత అని పేర్కొన్నారు.

**సర్పంచ్ దిడ్డి మోహన్ రావు సన్మానం**

కాటాపురం గ్రామ సర్పంచ్ దిడ్డి మోహన్ రావు కూడా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులు భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

పదో తరగతి ఫలితాల్లో కాటాపురం హైస్కూల్ విద్యార్థులు సాధించిన విజయంతో గ్రామం మొత్తం ఆనందోత్సాహాల్లో మునిగిపోయింది. విద్యార్థుల ప్రతిభతో ఈ పాఠశాల కీర్తి రాష్ట్రస్థాయికి చేరిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వాహనం స్టార్ట్ చేసే ముందు ఒక్కసారి చూడండి... ఒక ప్రాణాన్ని కాపాడండి

**గోవిందరావుపేట, మే 8(డిడి 9 వార్త)**

ఎండాకాలం తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవాల సంరక్షణపై పస్రా ఎస్సై తాజుద్దీన్ ప్రజలకు హృదయపూర్వక విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ కుక్కలు, పిల్లులు వంటి మూగజీవాల ప్రాణాలను కాపాడేందుకు చిన్న జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఎండ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు అనేక మూగజీవాలు వాహనాల కింద, చెట్ల నీడలో లేదా ఇళ్ల పరిసరాల్లో ఆశ్రయం పొందుతున్నాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు గమనించకుండా వాహనాలను స్టార్ట్ చేయడం లేదా కదిలించడం వల్ల అమాయక జంతువులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

అందుకే ప్రతి వాహనదారుడు వాహనం స్టార్ట్ చేసే ముందు తప్పనిసరిగా వాహనం కింద, చుట్టుపక్కల పరిశీలించి మూగజీవాలు ఉన్నాయా లేదా చూసుకోవాలని సూచించారు. ఈ చిన్న జాగ్రత్త ఒక ప్రాణాన్ని రక్షించగలదని పేర్కొన్నారు.

అలాగే వేసవి కాలంలో ఇంటి ముందు, కాలనీల్లో లేదా వీధుల వద్ద మూగజీవాల కోసం త్రాగునీరు, కొంత ఆహారం ఏర్పాటు చేయాలని కోరారు. మూగజీవాల పట్ల కరుణ చూపడం కేవలం జంతు ప్రేమికుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి మనిషి సామాజిక బాధ్యత అని ఎస్సై తాజుద్దీన్ స్పష్టం చేశారు.



“మన జాగ్రత్త...ఒక మూగజీవానికి జీవనాధారం” అని ప్రజలకు పిలుపునిచ్చారు.



# నిరుపయోగంగా మారిన పల్లె ప్రకృతి వనాలు..

- **అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం..**
- **ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా వీటిని ఉపయోగంలోకి తీసుకురావాలని ప్రజల ఆకాంక్ష.**

**మణుగూరు.మే 8 (డి డి 9వార్త)**

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీగా నిర్మించిన "పల్లె ప్రకృతి వనాలు" ప్రస్తుతం సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్నాయి.అధికారుల పర్యవేక్షణ లేకపోవడం, సరైన నీటివసతి ఏర్పాటు చేయకపోవడం మరియు నిర్లక్ష్యం వలన మొక్కలు ఎండిపోయి, వనాలు ముళ్ళపొదలు, చెత్తాచెదారం తో నిండిపోయి శిథిలావస్థకు చేరుకున్నాయి.దీనివల్ల ప్రభుత్వం ఖర్చు చేసిన లక్షలాది రూపాయలు వృధా అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వనాలను క్రమం తప్పకుండా పర్యవేక్షించేవారు లేకపోవడం, వనాల చుట్టూ సరైన కంచెలు లేకపోవడంతో వనాలు కళావిహీనంగా మారాయి. చాలా పల్లె ప్రకృతి వనాలు గ్రామాలకు దూరంగా ఉండటం, మరియు అక్కడ వాటికి సరైన నీటి వసతి కల్పించక పోవడంతో మొక్కలు ఎండిపోయి బీడు భూములను తలపిస్తున్నాయి.

ప్రజల ఆహ్లాదంకోసం నిర్మించిన ఈ ప్రదేశాలు ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మరియు బహిర్భూమికి వేదికలుగా మారుతున్న సందర్భాలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఉపాధి హామీ పథకం వంటి భారీ నిధులతో వీటిని నిర్మించినప్పటికీ సరైన రక్షణ లేక పెట్టుబడి అంతా వృధా అవుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వం లో వీటిపై చూపిన శ్రద్ధ ప్రస్తుతం లేకపోవడంతో అధికారుల పర్యవేక్షణ కరువైంది. దీంతో చాలా చోట్ల మొక్కల సంరక్షణ గాలికొదిలేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈ పల్లె ప్రకృతి వనాలను తిరిగి పునరుద్ధరించి గ్రామీణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, మంచి ఉద్దేశంతో ప్రారంభించబడిన ఈ వనాలను రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ ఆకస్మిక తనిఖీలు

**రాజేంద్రనగర్ మే 08 డిడి 9 వార్త**



శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో అవినీతి జరుగుతోందన్న పలు మార్లు ఫిర్యాదుల అందడంతో రంగారెడ్డి జిల్లా అవినీతి నిరోధక శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయం పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శంషాబాద్ తాహసీల్దార్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. తనిఖీల సందర్భంగా కార్యాలయంలోని పలు రికార్డులు,ఫైళ్లను పరిశీలించిన అధికారులు కొన్నికీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో కొన్ని వ్యవహారాల్లో అవినీతి జరిగినట్లు ఆనవాళ్లు లభించినట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించారు. పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోందని,సంబంధిత పత్రాలు అధికారుల పాత్రపై సమగ్ర దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలను అధికారికంగా వెల్లడిస్తామని ఆయన తెలిపారు.ఈ ఘటనతో ఎమ్మార్వో కార్యాలయంలో కలకలం రేగింది.